TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440



RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 81 | 11 - 6 - 2024 మంగళవారం | పేజీలు : 6 | వెల.4/-



## 25 ఎకరాల్లో వనదేవతల స్మృతి వనం..

- సమ్మక్క-సారలమ్మ ప్రాశస్త్యం, శాసనాలతో మ్యూజియం
- భవిష్యత్తు తరాలకు చరిత్రను తెలియజేయడమే లక్ష్యం
- చిలకల గుట్ట సుందరీకరణ, భక్తులకు మరిన్ని సౌకర్యాలు
- పర్యాటక ప్రాంతంగా మేడారం.. గిరిజనులకు ఉపాధి
- డీపీఆర్‌పై సర్కారు కసరత్తు.. వివరాలతో కేంద్రానికి లేఖ

హైదరాబాద్, జూన్ 10

వనదేవతలైన సమ్మక్క-సారలమ్మ చరిత్రను భవిష్యత్తు తరాలకూ తెలపాలని, ఇందుకోసం మేడారంలో వనదేవతల స్మృతి వనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. గద్దెల వెనుకవైపు ఉన్న 25 ఎకరాల స్థలంలో ఈ స్మృతి వనాన్ని నిర్మించాలని భావిస్తోంది. తల్లుల జాతర విశేషాలతోపాటు అప్పటి వస్తువులు, శాసనాలు, వనదేవతల ప్రాశస్త్య వివరాలతో మ్యూజియంను ఏర్పాటు చేయనుంది. చిలకల గుట్టను సుందరీకరించడంతోపాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు కసరత్తు చేస్తోంది. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)పై అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. ములుగు జిల్లాలోని మేడారంలో రెండేళ్లకొకసారి జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు వందల ఏళ్ల చరిత్ర ఉంది. జాతర సమయంలో వనమంతా జనంతో నిండిపోతుంది.

### భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేలా..

సమ్మక్క-సారలమ్మ చరిత్రను తెలిపేలా ఇప్పటికే చిలకల గుట్ట చుట్టూ ఉన్న ప్రహరీపై చిత్రాలను గిరిజన శాఖ ఏర్పాటు చేసింది. ఆ చిత్రాలు గోడలకే పరిమితం కావడం, గద్దెల ప్రాంగణానికి చిలకల గుట్టకు చాలా దూరం ఉండడంతో ఎక్కువ మంది భక్తులు వెళ్లలేకపోతున్నారు. ఈ క్రమంలో తల్లుల చరిత్రను కళ్లకు కట్టేలా డిటిటల్ మ్యూజియం ఏర్పాటు చేయనున్నారు. స్మృతివనంలో ముఖ్యంగా అప్పటి శాసనాలు, సమ్మక్క-సారలమ్మ వినియోగించిన వస్తువులను ప్రదర్శించనున్నారు



# రుణమాఫీకి విధివిధానాలు!

- రూపొందించాలంటూ అధికారులకు సీఎం ఆదేశం
- ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేసి తీరాల్సిందే
- బ్యాంకుల నుంచి రైతుల వివరాలు సేకరించండి
- నాలుగు రోజుల్లో ప్రతిపాదనలు పంపండి
- వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 10


రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో అన్నారు. ఇందుకు సంబంధించి వెంటనే విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సోమవారం సమీక్ష నిర్వహించారు. రైతు రుణమాఫీ పథకం అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని, పూర్తి స్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాల్ని సకరించి అర్హులను గుర్తించాలని సూచించారు. కటాఫ్ తేదీ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా, పీఏసీఎసల నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను కూడా అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు పూర్తిస్థాయి వివరాలతోపాటు అవసరమైన అంచనా వ్యయాన్ని కూడా రూపొందించాలని, స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని ఆదేశించారు. రుణమాఫీకి ఎన్ని నిధులు అవసరమవుతున్నాయో చూసుకొని ఆదాయ మార్గాలను అన్వేషించాలన్నారు.

మూడు, నాలుగు రోజుల్లో ప్రతిపాదనలు పంపించాలని, కేబినెట్ ముందు పెట్టి చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఒప్పందాలలో అవకతవకలు

విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

గత ప్రభుత్వ హయాంలో ఛత్తీస్ గఢ్ తో విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణ పనుల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడం విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ను ఏర్పాటు చేసింది.. విచారణలో భాగంగా నేడు ట్రాన్స్ కో, జెన్ కో మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, గత ప్రభుత్వంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేసిన అరవింద్‌కుమార్ హాజరయ్యారు. ఛత్తీస్ గఢ్ విద్యుత్ ఒప్పం దం, ఇతర అంశాలపై ప్రభాకర్ రావు, అరవింద్ నుంచి జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ వివరాలు సేకరించారు. కాగా రాష్ట్రప్రభుత్వానికి వీలైనంత త్వరగా నివేదిక ఇచ్చేందుకు జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్



విచారణను వేగవంతం చేసింది. విద్యుత్ అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో నిజనిర్ధారణ కోసం ఇప్పటికే బహిరంగ ప్రకటన జారీ చేసి ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. పవర్ ప్రాజెక్ట్ ల ఒప్పందాలు, కొత్త విద్యుత్ ప్రాంట్ ల నిర్మాణాలపూ అవగాహన కలిగిన వ్యక్తులు, విద్యుత్ రంగ నిపుణులు, సంస్థల నుంచి సూచనలు కమిషన్ స్వీకరించింది.



## కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన ఏపీ , తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఐదుగురు మంత్రులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు చెందిన జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ కు చెందిన కింజరాపు రామ్మోహన్ నాయుదు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మకు శుభాకాంక్షలు చెప్పారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుంచి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని కోరారు.

## కిషన్‌కు గనుల శాఖ మంత్రి



మోదీ ప్రభుత్వంలో ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖలను కేటాయించింది. తెలంగాణ నుంచి కిషన్ రెడ్డికి బొగ్గు, గనుల శాఖను అప్పగించిన కేంద్రం.. బండి సంజయ్‌కి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శాఖను ఇచ్చింది..

## జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడి

- భక్తులతో వెళుతున్న బస్సుపై బుల్లెట్ల వర్షం
- అదుపు తప్పి లోయలో పడిన బస్సు
- 10 మంది యాత్రికులు దుర్మరణం
- మరో 32 మందికి గాయాలు
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాం తి
- పరిస్థితిని సమీక్షిస్తున్న అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్

జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. రియాసి జిల్లాలో యాత్రికులతో వెళ్తున్న బస్సుపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 10 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 32 మంది గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన యాత్రికులు కత్రాలోని మాతా వైష్ణోదేవి ఆలయానికి వెళ్తుండగా ఆదివారం సాయంత్రం టెర్రరిస్టులు ఈ ఘాతుకానికి తెగబడ్డారు.

### డ్రోన్ లతో ఉగ్రవాదుల కోసం వేట

ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. సంఘటన ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరి ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. జమ్ముకశ్మీర్ లోని రియాసిలో ప్రయాణికుల బస్సుపై ఉగ్రవాదుల దాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా హస్తం ఉందని పోలీసులు అంటున్నారు.. రాజౌరి, రియాసి సరిహద్దు మధ్య ప్రాంతంలో వారు బస్సును లక్ష్యంగా చేసుకున్నారు. పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. ఉగ్రవాద కమాండర్ అబు హమ్జా రాజౌరిలో యాక్టివ్‌గా ఉన్నాడు. అబూ హంజా చిత్రం బయటపడింది. అతడి ఆచూకీ కోసం భద్రతా బలగాల సంయుక్త సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ దాడిపై విచారణకు ఆదేశాలు జారీ చేశారు. దీని బాధ్యతను ఎన్ఐఏకు అప్పగించారు. దీంతో పాటు ఎన్ఐఏ ఫోరెన్సిక్ బృందాన్ని కూడా ఘటనా స్థలానికి పంపారు. దీంతోపాటు ఎఫ్ఎస్ఎల్ బృందం ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించింది.

### అదుపుతప్పి లోయలో బస్సు..

ఘటన తర్వాత సమీపంలోని గుహల్లోకి వారు పారిపోయి ఉంటారని భావిస్తున్నారు. ఈ క్రమంలో దాడి జరిగిన ప్రాంతం చుట్టూ దట్టమైన అడవి, భారీ వృక్షాలతో ఉండటంతో ఉగ్రవాదుల్ని పట్టుకునేందుకు అధికారులు డ్రోన్‌లను ఉపయోగిస్తున్నారు. కాగా శివ ఖోరీ మందిరం నుంచి వైష్ణో దేవి ఆలయం వైపు వెళ్తుండగా సమీపంలోని అడవిలో దాక్కున్న ఉగ్రవాదులు బస్సుపై దాడి చేసి కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల్లో బస్సు డ్రైవర్‌కు గాయాలవ్వడంతో నియంత్రణ కోల్పోయాడు. ఈ క్రమంలోనే బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. వాహనం లోయలో పడినప్పటికీ ఉగ్రవాదులు బస్సుపై కాల్పులు కొనసాగించారు. ఈ ఘటనలో ఇద్దరు లేదా ముగ్గురు ఉగ్రవాదులు పాల్గొన్నారని అంటున్నారు.



### రాష్ట్రపతి, మోదీ దిగ్భ్రాం తి..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిస్థితిని సమీక్షించారు. ఘటనలో గాయపడిన వారందరికీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించా. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, కేంద్ర మంత్రి అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తదితరులు ఉగ్రదాడిని ఖండించారు. కాగా కశ్మీర్ పరిస్థితిని అమిత్ షా, రాజనాద్‌సింగ్ లుఎప్పటికప్పుడు అక్కడి అధికారులతో సమీక్షిస్తున్నారు..

# ఘనంగా ఎడిటర్ రాజు జన్మదిన వేడుకలు






**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
ప్రజా గొంతుక మరియు మన సాక్షి పత్రిక ఎడిటర్ గుండా రాజు జన్మదిన సందర్భంగా జనగామ హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా వారి కార్యాలయంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా యాకుబ్ పాషా మాట్లాడుతూ పత్రిక రంగంలో మరింత ఉన్న స్థాయికి వెళుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు ప్రభ జనగామ టౌన్ రిపోర్టర్ జాజాల బాలయ్య,మహమ్మద్ అబ్దుల్ రహీం,రాకేష్, మల్లికార్జున్ ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ తినిపిస్తున్న ప్రజాదర్బార్ స్టాఫ్ రిపోర్టర్ బాగిర్తి నరేష్




బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న సూర్య,రఘు,మహేష్ తదితరులు



నకీర్త శివమణి పుట్టిన రోజు వేడుకలు



పుట్టిన రోజు సందర్భంగా నకీర్త మధు తో..



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి,బడుల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను ప్రజలకు తెలియజేసేందుకు ఉద్దేశించిన "బడిబాట కార్యక్రమం" పై రాసి,పాడిన పాటను కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గానుగుపహాడ్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రవీందర్,యశ్వంతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు వసంత కలిసి ఈ పాట పాడి రికార్డింగ్ చేయించారని డీఈఓ రాము,కలెక్టర్ కు వివరించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారిని అభినందిస్తూ ఈ పాటను బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో వినిపించాలని,విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వారి తల్లితండ్రులకు తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్,జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తీత తాత్కాలికంగా నిలుపుదల ...



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రాజెక్టు నిర్మాణ పనులకు సేకరిస్తున్న ఇసుక తీతను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రజలకు హామీ ఇచ్చారు.సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో దేవరుప్పుల మండల ప్రజలు ఇసుకతీతపై జిల్లా కలెక్టర్ కు ప్రజాప్రతినిధులతో కలిసి వచ్చి విజ్ఞాపన అందజేశారు.దేవాదుల ఎత్తిపోతల పథకం లో భాగంగా పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యామ్ నుండి సేకరిస్తున్న ఇసుకను నిలుపుదల చేయించాలని కలెక్టర్ ను కోరారు.ఇసుకతీత ద్వారా మండలంలో భూగర్భ జలాలు అడుగింటి పోతున్నాయని పంట పొలాలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని ఇసుకతీతను నిలుపుదల చేయించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు హామీ ఇస్తూ ఇసుకతీతను తాత్కాలిక నిలుపుదల చేయిస్తామన్నారు.భూగర్భ జలాలు ఇంకిపోకుండా పంట పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్,ఆర్డిఓ కొమరయ్య, వ్యవసాయ శాఖ,నీటిపారుదల శాఖ,భూగర్భ జల శాఖ,గనుల శాఖ అధికారుల సాంకేతిక బృందం పర్యటిస్తుందని,అధికారుల బృందం అందజేసిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ రోహిత్ సింగ్ జిల్లా అధికారులు,దేవరుప్పుల మండలం ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



పట్టణానికి చెందిన రోండ్ల జగదీష్ రెడ్డి గారి తృతీయ వర్ధంతి సందర్భంగా అన్నయ్య వదిన రోండ్ల జగన్మోహన్ రెడ్డి-రేణుక,అక్క బావ మోతే రేణుక దేవి కృష్ణారెడ్డి జనగామ పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమాన్ని ముం దుండి నడిపించిన నమిలే శంకర్ ని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నమిలే శంకర్ సందర్భం వచ్చినప్పుడు మహా అన్నదాన కార్యక్రమాల్లో భాగస్వాములతో నిలువ నీడలేని నిరాశ్రయులకు అండగా నిలబడుతున్నారని కొనియాడారు.ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ అనాధలకు ఆకలి తీర్చి భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రజలు యువత భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో నమిలే శంకర్,చాట్ల సుధాకర్,సుంకరి శేఖర్,కోయ్యాడ రవి,బింగి నరసింహులు,బొట్ల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఉద్యోగాల ఎంపిక పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

కేంద్ర ప్రభుత్వ అగ్నిపత్ పథకం కింద అగ్నివీర్వాయు ఉద్యోగాల ఎంపిక పరీక్ష కోసం అవివాహిత పురుషులు,మహిళల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 8 ఉదయం 11 గంటల నుంచి 28 వ తేదీ రాత్రి 11 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆన్లైన్ పరీక్ష తేది అక్టోబర్ 18 నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.అభ్యర్థులు గుర్తింపు పొందిన విద్యా బోర్డుల నుంచి గణితం,ఫిజిక్స్,ఇంగ్లీష్ తో ఇంటర్మీడియెట్ (10ం2) తత్సమాన పరీక్షలో కనీసం 50% మార్కులు,ఆంగ్లంలో 50% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు.(లేదా) ఇంజనీరింగ్ లో (మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/ఆటోమొబైల్/కంప్యూటర్ సైన్స్/ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) మూడేళ్ల డిప్లొమా కోర్సులో 50% మార్కులతో ఉత్తీర్ణత,డిప్లొమా ఇంగ్లీష్ లో 50% మార్కులతో ఉత్తీర్ణత (లేదా) నాన్ వొకేషనల్ సబ్జెక్టు తో రెండేళ్ల వొకేషనల్ కోర్సులో 50% మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని వివరించారు. రిజిస్ట్రేషన్, పరీక్ష రుసుము రూ. 550/- అని తెలిపారు.మరిన్ని వివరాలకు https://agnipathvayu.cdac.in వెబ్ సైట్ ద్వారా సంప్రదించి, దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు**

**- చిల్పూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా**

**- డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు అందజేత**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/చిల్పూర్:

మండలంలో వివిధ గ్రామాల్లోని రైతులు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న పెండింగ్ భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బాధిత రైతులచే తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సాధం రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మండల తాసిల్దార్ కార్యాలయంలో రైతుల భూ సమస్యలను పరిష్కరించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు.ఈ సమస్యపై తాసిల్దార్ ని ఆ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రశ్నిస్తే ప్రజల కోసం పనిచేసే సాదం రమేష్ పై అక్రమ కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడడం మంచిది కాదన్నారు.సిపిఎం పార్టీ అధికారులకు వ్యతిరేకం కాదన్నారు.కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. తాసిల్దార్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా రైతులను చెప్పులు అరిగేటట్టు ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు.డిఎస్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని,రిజిస్ట్రేషన్లు చేసే సందర్భంలో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం చెప్పకపోవడం మూలంగా రైతు కుటుంబాల మధ్య తగాదాలు వస్తున్నాయని అన్నారు.రైతులు తమ అవసరాల కోసం పోలియో పహాని నకలు పొజిషన్ సర్టిఫికెట్స్ కావాలని అడిగితే ఇవ్వడం లేదని అన్నారు.మండలంలో భూ సర్వేయర్ లేకపోవడంతో భూతగాథలు సత్వరం పరిష్కారం కావడం లేదని పర్మినెంట్ సర్వేయర్ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.మండలంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బోనగిరి కుమార్ పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు,రైతులు పోల్ సంపత్,అపరాధపు రాజు,గుంటి భీమయ్య,బి.మహేష్,డి.చిన్న ఐలయ్య,నలిమెల శంకర్,వెలిశాల సమ్మయ్య,సుంకరాజు,సాదం రాజు,ఊరడి మల్లయ్య,నలిమేల రవి,గోలి రాజు,గోలి శంకర్,గట్టయ్య వీటితోపాటు వివిధ గ్రామాలకు చెందిన బాదిత రైతులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా (21) అర్జీలను స్వీకరించి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అడవికేశ్వాపూర్ గ్రామం జనగామ మండలానికి చెందిన బి.అరుణ్ కుమార్ నిబంధనలకు విరుద్ధంగా నకిలీ మరణ ధృవీకరణ పత్రం జారీ చేసిన దానిపై విచారణ జరిపించుట కొరకు దరఖాస్తు చేసుకున్నారు.రాఘవాపూర్ గ్రామం స్టేషన్ ఘన్‌పూర్ మండలానికి చెందిన సింగపురం రాజు తమ తండ్రి పేరిట ఉన్న ల్యాండ్ ను రికార్డులలో నమోదు చేయుట గురించి దరఖాస్తు చేసియున్నారు.ఉప్పుగల్లు గ్రామం జాఫర్గడ్ మండలానికి చెందిన వెన్న కళావతి 120 గజాల తమ ప్లాటు విషయమై తమకు రక్షణ కల్పించాలని అర్జీ ద్వారా కోరారు.జనగామ మండలం కుర్మ వాడకు చెందిన సాధన భూలక్ష్మీ, తమ కుమారులు కుమార్తె సరిగ్గా చూడకుండా తమ ల్యాండ్ ను రాసివ్వాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నందున సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించనైనది.గోవర్ధనగిరి గ్రామం రఘునాథపల్లి మండలానికి చెందిన రైతులు తమ భూమికి సంబంధించి హద్దురాళ్ళను నిర్ణయించుటకు దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,డీఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి,డీడబ్ల్యూఓ జయంతి, డీఏఓ వినోద్ కుమార్,వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రశ్నించే గొంతుకగా పేరొందిన ప్రజా నాయకుడు సామాన్య నేపథ్యం నుండి వచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న ని మాజీ ఎమ్మెల్యే,జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అలాగే సామాన్య ప్రజానీకం తరపున అనునిత్యం తన వాయిస్ వినిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొమ్మూరి రాజేష్ రెడ్డి,పుట్టా రమేష్ తదితర జనగామ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
TELTEL12349




# రాబోయే ఐదేళ్ళు వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుంది





### కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి బండి సంజయ్ వారికి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్




**రాజేంద్ర నగర్ /జూన్ 10( మన సాక్షి గొంతుక )**

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో నరేంద్ర మోడీ వరుసగా మూడోసారి ప్రధాన మంత్రిగా భాద్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ 2014, 2019 మరియు 2024 లో వరుసగా భారత ప్రధానిగా నరేంద్ర మోదీవారు ప్రమాణ స్వీకారం చేశారు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి వారు రెండోసారి కేంద్రకాబినెట్ మంత్రిగా, అలాగే బండి సంజయ్ కేంద్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది,జమ్మూకాశ్మీర్ లో గల ప్రఖ్యాత దేవాలయమైన శ్రీ వైష్ణో దేవి అమ్మవారిని ప్రత్యేక దర్శనం చేసుకొని అమ్మవారి ప్రసాదాన్ని ఢిల్లీలో నూతనంగా కేంద్ర సహాయ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్ వారికీ అందజేసి వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్. ఒక సామాన్య కార్యకర్తకు ఇలాంటి గొప్ప అవకాశాలు దక్కడం కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే సాధ్యమని అన్నారు. రాబోయే ఐదేళ్ళు వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ సుపరిపాలన అందించాబోతున్నారని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ లో రైతుల అభివృద్ధి, యువత అభివృద్ధి, పేదల అభివృద్ధి, మహిళల అభివృద్ధి ఎంతో కీలకమని అన్నారు. అదేవిదంగా పేద ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా మోదీ పాలన కొనసాగుతుందని, బీజేపీ హయాంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# నేటి సమాజంలో ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరం

### జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ ఆదేశాలతో మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతో పాటు ఆత్మ రక్షణకు కరాటే లాంటి విద్యలు ఎంతో అవసరమని మానసిక ఎదుగుదలకు,శరీర దృఢత్వానికి,కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు శ్రీభాష్యం శేషాద్రి,ఇర్రి మల్లారెడ్డి, రాజకీయ విశ్లేషకులు తాటి కుమార్ లు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్ ఫోన్ కు అలవాటుతున్నారని,సెల్ ఫోన్ మోజులో పడకుండా తల్లిదండ్రులు కరాటే లాంటి విద్యలు నేర్పించడం పట్ల తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులు



శ్రద్దతో కరాటే నేర్చుకొని దేశ రక్షణ కు పాటు పడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు,సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ ట్రక్టర్స్ కార్తీక్,రాజు,అక్షిత్ మణివర్ధన్,ప్రణయ్,చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుంటి ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

**- విద్యార్థి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లో, పండ్లు, పంపిణీ**

**-విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది**

**- రంగారెడ్డి జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్**





**రాజేంద్ర నగర్ /జూన్ 10/మన సాక్షి గొంతుక**

ఘనంగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు శంషాబాద్ మున్సిపల్ మరియు మండల్ పరిధిలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా మున్సిపల్ పరిధిలో మరియు కవ్వగూడ గ్రామంలోని చైతన్య మహిళా మండలి లో విద్యార్థి విద్యార్థులకు ఆయన పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లో, పండ్లు, పంపిణీ చేశారు. ఆయనకు తన కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులు జిల్లా నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నా యొక్క జన్మదినాన్ని కవ్వగూడా గ్రామంలో చైతన్య మహిళా మండలి లో ఉన్న చిన్నారులతో విద్యార్థులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని చిన్నారులు చూపించిన ప్రేమ ఆప్యాయతులను మర్చిపోలేనని వారు ఆప్యాయంగా పలకరిస్తూ నాకు అన్నయ్య జన్మదిన శుభాకాంక్షలు అని శుభాకాంక్షలు తెలిపారు వారితో గడిపిన క్షణాలు చాలా మధురనుభూతులను ఇచ్చిందని ఇందాక మంచి కార్యక్రమం చిన్నారుల మధ్య జరుపుకుంటారని ఎన్నడూ ఊహించలేదని చిన్నారులతో నా జన్మదినాన్ని జరుపుకోవడం ఆ పూర్వజన్మగా భావిస్తూ నాకు సహకరించిన మహిళా మండలి వారికి నా తోటి స్నేహితులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను.. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజీరుద్దీన్,మధుపాల్, జి పి పాల్సన్, తూర్పు సంజీవరెడ్డి, జి పవిత్ర సాగర్, జిజే సుబోత్ స్వరాజ్,జే ప్రకాష్, నేదునూరి చిరంజీవి గౌడ్, ఏర్పుల ప్రభాకర్, కాజా పాషా, నజీముద్దీన్, శ్రీనివాస్ యాదవ్, సురేష్ ముదిరాజ్, సంతోష్ కుమార్, నరసింహ, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# భవిష్యత్ లోతెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుంది

**- బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ సారా కుమార్**

**- ముచ్చటగా మూడోసారి భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీగారికి శుభాకాంక్షలు**

**- రెండవసారి కేంద్రమంత్రిగా ఎన్నికైన కిషన్ రెడ్డి, బండి సంజయ్లకు శుభాకాంక్షలు తెలిపిన, సార కుమార్ గౌడ్**



**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

నరేంద్ర మోడీ,మూడవ సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కేంద్రమంత్రివర్గంలో సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎన్నికయ్యారు. సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని, బండి సంజయ్, కేంద్ర మంత్రులుగా ప్రదోన్నతి పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన సారా కుమార్ గౌడ్ అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ నుండి కేంద్ర మంత్రి గా ఎన్నికైన శ్రీనివాస శర్మలకు శుభాకాంక్షలు తెలిపిన సారా కుమార్ గౌడ్,. ఈ సందర్భంగా భవిష్యత్ లో తెలంగాణాలో బీజేపీ బలపడుతుందని, అధికారంలోకి వస్తుందని సారా కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. అదేవిదంగా రాబోయే ఇదేళ్లలో బీజేపీ హయాంలో తెలంగాణా లో మరింత అభివృద్ధి జరగబోతుందని,వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుందని అన్నారు.

# మారమ్మ-సడవలమ్మ అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి





**మన సాక్షి గొంతుక జూన్ 10 (చెన్నూర్)**

కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో మారమ్మ-సడవలమ్మ జాతర లో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. మారమ్మ-సడవలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు. నక్కలపల్లి కొత్త గూడెం వాడలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ ను ప్రారంబిహించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజవర్గం కేంద్రంలోని క్యాంప్ ఆఫీసు లో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. పలు సమస్యలపై ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే. చెన్నూరు పెద్ద చెరువు లో చేపల వేట విషయంలో బెస్తవాళ్ళు, తెనుగు(ముదిరాజ్)కులస్థు ల మధ్య తలెత్తిన వివాదం పరిష్కారం కోసం రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ తో మాట్లాడుతానని హామీవడం జరిగింది.

# దేశానికి రక్షణ నరేంద్ర మోడీ

### బచ్చన్నపేట మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల బిజెపి అధ్యక్షుడు చిలుముల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,నరేంద్ర మోది వరుసగా మూడవ సారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు మోది నాయకత్వం లోనే దేశం అభివృద్ధి బట లో నడుస్తుంది అని అన్నారు. అలాగే బచ్చన్నపేట మండల కేంద్రము లో బిజెపి నాయకులు టపాసులు కాల్చి సంబురాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెండెం నగేష్,రాము పిఎసిఎస్సి మాజీ వైస్ చైర్మన్ బేజాడి సిద్ధులు, మరియు బూత్ అధ్యక్షులు కక్కర్ల చంద్రం,కేసయ్య,మినయ్య బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గణేష్, మరియు సీనియర్ నాయకులు సాయి తేజ,అరుణ్,కొత్త శ్రీను, తిరుపతి, నవీన్,,తదితరులు సినియార్ నాయకులూ పాల్గోన్నారు..



# వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించాలి







**పోచారం 10 జూన్ (మన సాక్షి గొంతుక)**

ప్రజావాణిలో ప్రజల ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని.మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పదో వార్డ్ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ కలిసి ప్రజల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటిని పరిష్కరించాలని, ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని. ప్రజలు తమ సమస్యలను తెలియజేయడంతో సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశానుసారంగా ఆయా శాఖల అధికారులు ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల దరఖాస్తులను వాటిని పరిశీలించి, వాటికి తగు పరిష్కారం చేపట్టాలని. పోచారం మున్సిపల్ కమిషనర్ వేమన రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ వేమన్ రెడ్డి స్పందిస్తూ... తప్పకుండా ప్రజావాణి ద్వారా ప్రజలిచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిశీలించి. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకర్ రెడ్డి, రాజీవ్ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గోకారపు ఆంజనేయులు గౌడ్, రేవంతన్న సైన్యం మోటుపల్లి వెంకట్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి బద్దం మల్లికార్జున్ రెడ్డి మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,చిన్నరాంచర్ల, గ్రామానికి చెందిన రామగల్ల (గందమల్ల) విమలమ్మ, ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 74 సం?ల నుండి పట్టా, కాస్తు కలిగి ఉండి, చిన్నరాంచర్ల గ్రామ శివారులో 5-16 గుంటల భూమిని వదిలి మేము కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వలస పోయినాము. అక్కడే జీవనోపాధి చేసుకుంటూ జీవించినాము. మా పట్టాదారు, భర్త రామగల్ల లక్ష్మయ్య, ఆగయ్య అనే వ్యక్తి 2006 సంవత్సరంలో మరణించినాడు. 5-16 గుంటల భూమి వేరే వ్యక్తుల పట్టా అయి ఉన్నందువల్ల దానిని పరిశీలించి మా భూమి మాకు ఇప్పించగలరని కోరాము అన్నారు. 11-03-2024 రోజున పాసుబుక్కు కొరకు ఆన్లైన్ మీసేవలో ధరఖాస్తు కూడా చేసుకున్నాము. దానికి మీసేవలో ఛాలన్ 11,800/-లు ప్రభుత్వానికి చెల్లించాము. మాకు తగిన న్యాయం చేయగలరని ప్రజావాణిలో కలెక్టర్ ని కోరడం జరిగిందని తెలియజేశారు.



# బడిబాట కార్యక్రమంలో భాగంగా పల్లె నిద్రలో పాల్గొన్న ఎమ్మార్వో

**మన సాక్షి గొంతుక న్యూస్/పాపన్నపేట**

పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్రలో పాల్గొన్న కుర్తివాడ స్పెషల్ ఆఫీసర్ పాపన్నపేట ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు ఎంపీటీసీ రమేష్ గౌడ్ జెడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మేఘ్య నాయక్ ఇతర ఉపాధ్యాయులు మరియు గ్రామ నాయకులు గ్రామ యువకులు బలవంత రావు శ్రీధర్ కిరణ్ మోహన్ రావు శ్రీధర్ నాగరాజు శ్రీధర్ విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రమైన పాపన్నపేటలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర

# కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జంగిటివిద్యనాథ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**





పడమటి కేశవాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు , ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని , శాలువలతో సత్కరించి కేకులు కట్ చేపించి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని వేడుకుంటున్నట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జంగిటి విద్యనాథ్, ఆరుగొండ పరుశరాములు, నిమ్మ బాల్రెడ్డి, చల్ల సంతోష్ రెడ్డి ,సుండు రవి రామ్ చారి గిద్దెల కరుణాకర్ రామ నర్సింలు గణేష్ ఎర్రోళ్ల కిషన్ బాల్ నర్సు బండి అశోక్ బాబు నాగరాజు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**గజ్వేల్,జూన్10,మనసాక్షి గొంతుక**



మర్కుక్ మండలం పాతూరు గ్రామంలో కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న నాయి బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు ఔషల స్వామి నాయి అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాతూరు గ్రామంలో సోమవారం రోజున ఒక సమీక్షంలో ఆయన మాట్లాడారు రెక్కడితే గాని డొక్కాడని నాయి బ్రాహ్మణులు కులవృత్తులను నమ్ముకొని త్రీవ ఆర్థిక ఇబ్బందులతో సతమతం కావడం జరుగుతుందన్నారు. నాయి బ్రాహ్మణ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారికి ప్రభుత్వం సబ్సిడీపై సెలూన్ షాపులకు లోన్స్ పాటు రుణాన్ని అందించి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సామాజికవేత్త జన్మదిన వేడుకలు పాల్గొన్న జర్నలిస్టులు




**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**

సామాజికవేత్త ,ప్రజా సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బచ్చన్నపేట ప్రెస్ క్లబ్( 272/2023) అధ్యక్షుడు జంగిలి సాయిబాబా ,చింతల మధు కృష్ణ పాల్గొని శాలువతో సత్కరించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపద అంటే నేనున్నానంటూ కొన్నే గ్రామంలో ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న కోడూరు శివకుమార్ ను అభినందించారు. ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని కోరారు. అనంతరం వారికి మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడి, జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యువ నాయకుడు

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా యూత్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు,బనుక శివరాజ్ యాదవ్ జన్మదిన వేడుకల్లో, బచ్చన్నపేట మండల యువ నాయకుడు ఎద్దు హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి, కేకులు కట్ చేపించి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , జనగామ జిల్లాలో యువనాయకత్వానికి మారుపేరు బనుక శివరాజ్ యాదవ్ అని అన్నారు. జనగామ డిసిసి జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వెంటే నడుస్తూ యువ నాయకత్వాన్ని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న బనుక శివరాజ్ యాదవ్ కు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు అని తెలియజేశారు.

# ప్రతి సోమవారం "ప్రజావాణి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు



**పోచారం 10 జూన్ (మన సాక్షి గొంతుక)**

మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ ఆఫీస్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం మున్సిపల్ అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేమన రెడ్డి మాట్లాడుతూ... పోచారం మున్సిపాలిటి పరిధిలో ఉన్న ప్రజలందరూ ఈరోజు మొదలైన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై కావలసిన పరిష్కారం గురించి ఈ ప్రజావాణి కార్యక్రమంలో మీ సమస్యలను దరఖాస్తు రూపంలో అధికారులకు ఫిర్యాదు చేసుకోగలరని ఆయన అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మీరు ఇచ్చే ఫిర్యాదులను తీసుకుంటామని, ఇలాంటి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తమకున్న సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలియజేశారు.

## అనకాపల్లి లో నూకాంబికను దర్శించుకున్న పవన్ కల్యాణ్

విశాఖపట్నం,
జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సోమవారం అనకాపల్లి నూకాలమ్మను దర్శించుకున్నారు. కూటమి పార్టీ విజయం సాధించాక తొలుత తాను నూకాంబికను దర్శించుకున్నాకే పిఠాపురంలో అడుగు పెడతానని ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పట్లో పవన్ పేర్కొన్నారు. అనుకున్నట్టుగానే ప్రత్యేక విమానంలో పవన్ విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని అనంతరం ఆయన అనకాపల్లి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపించి, పవన్ కల్యాణ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పవన్‌కు అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు ఘనంగా స్వాగతం పలికారు.



# ప్రభుత్వంలో పవర్ స్టార్



## జనసేనానికే హోంశాఖ

- డిప్యూటీ సీఎం సహా మరో కీలక శాఖ
- చంద్రబాబు ప్రతిపాదన.. పవన్ ఓకే
- కేబినెట్ కూర్పుపై బాబు ఫోకస్
- రేపు బెజవాడలో కూటమి భేటీ
- 26 మందితో మంత్రి మండలి ప్రమాణం?
- టీడీపీకి 22 బెర్త్ లు
- జనసేనలో అయిదారుగురు ఆశావహులు
- బీజేపీకి ఒకటా? రెండా?
- మిత్రులకు ఎన్ని బెర్త్ లో సస్పెన్స్

, విజయవాడ
కొద్ది రోజులుగా ఏపీలో నూతన ప్రభుత్వంలో జన సేన అధినేత చేరుతారా లేదా అనే ఒక సందిగ్ధత పవర్ స్టార్ ఓ క్లారిటీ ఇచ్చారని తెలుస్తోంది. చంద్రబాబు సూచన మేరకు పవన్ భవిష్యత్ బాధ్యతల పైన ఒక నిర్ణయానికి వచ్చారట. ఈ స్థితిలో కొత్త ప్రభుత్వంలో పవన్ పాత్ర సుస్పష్టమైంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకే ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ కళ్యాణ్ అని తేల్చి చెప్పారని తెలుస్తోంది. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ కీలక బాధ్యతలకు అంగీకరంచారని సమాచారం.. ప్రస్తుతం చేతిలో సినిమాలు ఉండటంతో మంత్రివర్గంలో చేరాలా వద్దా అనే అంశం పైన ఆయన కొన్ని రోజులుగా డైలమాలో ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించారు. తాజాగా, ఒక జాతీయ మీడియాతో పవన్ ఈ విషయాన్ని స్పష్టం చేసారు. ఇదే అంశం పైన చంద్రబాబు, పవన్ మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. జనసేనకు నాలుగు మంత్రి పదవులు దక్కనున్నట్లు సమాచారం. జనసేన నుంచి ఎవరికి మంత్రి పదవులు ఇవ్వాలి.. ఏ శాఖలు ఇవ్వాలనే దాని పై ఇద్దరూ ఒక నిర్ణయానికి వచ్చారని ప్రచారం జరుగుతోంది.

### డిప్యూటీ సహా .. కీలక శాఖలు

చంద్రబాబుతో పాటుగానే పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం ఖాయమైనట్లు సమాచారం. ఇక..పవన్ కల్యాణ్ కు కీలక శాఖలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. అందులో భాగంగా గత అయిదేళ్ల కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు విఫలమయ్యాయని చంద్రబాబు, పవన్ ప్రతీ సభలోనూ అన్నారు. అదే సమయంలో జగన్ ప్రభుత్వంలో స్థానిక సంస్థలు, పంచాయితీలకు అధికారాలు,.. నిధులు ఇవ్వకపోవటం పైన పవన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. దీంతో..ఏపీలో కీలకమైన ఈ అంశాల పైన పవన్ తానే ప్రత్యేకంగా బాధ్యత తీసుకోవాలని భావిస్తున్నారు. ఇదే అంశం పైన చంద్రబాబుతో నూ చర్చలు జరిగినట్లు సమాచారం. ఈ స్థితిలో డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కు హోం శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్రంలో జనసేనకు మంత్రి పదవి దక్కకపోవటంతో ఏపీలో జనసేనకు 45 శాఖలు కేటా యిం చాలని పవన్ కోరిన ట్లు తెలుస్తోంది. తొలి సారిగా అసెంబ్లీలో అడుగు పెడుతూనే..పవన్ తీసుకొనే కొత్త బాధ్యతల నిర్వహణ పైన ఆసక్తి కనిపిస్తోంది.

### రేపు ఏపీ కూటమి భేటీ

కేబినేట్ కూర్పుపై ఏపీ కూటమి ఎమ్మెల్యేలు మంగళవారం విజయవాడలోని కన్వెన్షన్ హాలులో సమావేశం కానున్నారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు జరగనున్న ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. ఈ భేటీలో ఎల్పీ నేతగా చంద్రబాబును ఎన్నుకోనున్నారు. బుధవారం ఉదయం దాదాపు పదకొండున్నర గంటల సమయంలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

### మిత్రులకు ఎన్ని బెర్త్ లో...

జనసేన నుంచి నలుగురైదుగు రు మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి మంత్రులుగా ఎంతమంది ప్రమాణ స్వీకారం చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. మొత్తం సీఎంతో కలిసి 26 మందికి ఛాన్స్ ఉంది. ఆ లెక్కన కొత్త జిల్లాలు 26 ఉన్నాయి. జిల్లాకు ఒకరికి మంత్రిగా ఛాన్స్ ఇస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. టీడీపీ నుంచి సీనియర్లు ఈసారి పదవులు ఆశిస్తున్నారు. ఈసారి ఎక్కువ సీట్లు గెలుచుకోవడంతో ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. ఈ రోజు..రేపు పవన్..బీజేపీ నేతలతో చంద్రబాబు కేబినెట్ కూర్పు పైన తుది కసరత్తు జరుగుతోంది. ఇందులో మంత్రుల పేర్లు..శాఖలు ఖరారు కానున్నాయి. కొత్త ఎన్నికైన మహిళలకు అవకాశం ఇవ్వనున్నారు. లేదంటే రెండున్నర ఏళ్లకు కేబినెట్ ను మార్చే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అంటున్నారు. దాదాపుగా 22 మంది టీడీపీ ఎమ్మెల్యేలను మంత్రి మండలిలోకి తీసుకోవాలన్నది అధినేత ఆలోచనగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జనసేనకు మూడు, బీజేపీకి ఒకటి ఇవ్వవచ్చని అంటున్నారు.



## అనకాపల్లిలో జనసేనాని

### నూకాంబికను దర్శించుకున్న పవన్ కల్యాణ్

విశాఖపట్నం,
జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సోమవారం అనకాపల్లి నూకాలమ్మను దర్శించుకున్నారు. కూటమి పార్టీ విజయం సాధించాక తొలుత తాను నూకాంబికను దర్శించుకున్నాకే పిఠాపురంలో అడుగు పెడతానని ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పట్లో పవన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపించి, పవన్ కల్యాణ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 13 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు

బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఖాళీలను భర్తీ చేసేందుకు ఉప ఎన్నికలు నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయించింది.జులై 10వ తేదీన ఎన్నికలు, జూలై 13న ఓట్ల లెక్కింపు ఉండనుంది. ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది.

### జూన్ 14వ తేది నుంచి నామినేషన్ల స్వీకరణ

ఇక, బీహార్‌లో ఒక స్థానానికి, బెంగాల్‌లో 4, తమిళనాడులో 1, మధ్యప్రదేశ్‌లో 1, ఉత్తరాఖండ్‌లో 2, పంజాబ్‌లో 1, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని 3 స్థానాలకు జూలై 10న ఉప ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ స్థానాలకు సంబంధించి జూన్ 14వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది. నామినేషన్ వేసేందుకు చివరి తేదీ జూన్ 21 కాగా.. జూన్ 24న నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఇక, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ జూన్ 26గా ఎన్నికల సంఘం నిర్ణయించింది.

## కేంద్ర మంత్రి పదవిని వదిలేస్తా

- సినీ హీరో సురేష్ గోపి సంచలన ప్రకటన

ప్రధాని మోడీ 3.0 ప్రభుత్వంలో కేరళకు చెందిన ఏకైక బీజేపీ ఎంపీ సురేశ్ గోపీ కూడా ఉన్నారు. అయితే ఇప్పుడు ఆయన ఆ పదవి నుంచి తప్పుకోనున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఓ ఛానెల్‌తో మాట్లాడిన ఆయన త్వరలోనే ఆ పదవి నుంచి రిలీవ్ అవుతారని భావిస్తున్నట్లు చెప్పారు. తాను మంత్రి పదవి అడగలేదని సురేష్ గోపి అన్నారు. మంత్రి పదవిని వదులుకోవడానికి గల కారణాన్ని సురేష్ గోపి వివరిస్తూ.. 'నేను చాలా సినిమాలకు సైన్ చేశానని, వాటిని చేయాల్సిన బాధ్య త తనపై ఉందని చెప్పారు.. సినిమా షూటింగ్ లతో బిజీగా ఉండే తాను మంత్రి పదవికి న్యాయ చేయలేననిని రాశ వ్యక్తం చేశారు.. అయితే త్రిసూర్ ఎంపీగా కేరళ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.. త్రిసూర్ ప్రజల కోసం పనిచేస్తానని చెప్పాడు. అక్కడి ప్రజలతో వారికి ఎలాంటి ఇబ్బంది లేదు.

### కేరళలో తొలిసారి కమల వికాసం..

2024 లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో బీజేపీ తొలిసారిగా ఖాతా తెరిచింది. సురేష్‌గోపి త్రిసూర్ నుండి బిజెపి టిక్కెట్‌పై పోటీ చేసి విజయం సాధించి చరిత్రలో తన పేరును లిఖించుకున్నారు. ఈ స్థానంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) పోటీ చేసిన వీఎస్ సునీల్ కుమార్ 74,686 ఓట్ల తేడాతో సురేష్‌గోపీ చేతిలో ఓడిపోయారు. లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యే ముందు సురేష్‌గోపీ 2022 వరకు రాజ్యసభ ఎంపీగా కూడా ఉన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ అయ్యారు. సురేష్ గోపి సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో సుపరిచితుడు... చాలా పెద్ద చిత్రాలలో కనిపించాడు. ఇది కాకుండా, అతను అనేక టీవీ షోలకు హోస్ట్‌గా కూడా ఉన్నాడు.

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ ఎంపీ జి.కిషన్ రెడ్డికి కేంద్ర కేబినెట్‌లో చోటు లభించింది. కిషన్‌రెడ్డికి మంత్రి పదవి లభిస్తే తెలంగాణకు బీజేపీ కొత్త సారథి ఎంపిక ఉంటుందనేది భావనతో ప్రయత్నాలు ప్రారంభించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ తదితరులు ఈ పదవి కోసం గత కొద్ది రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అటు కేంద్ర కేబినెట్‌లో చోటు కోసం, అలాగే ఇటు బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఆశిస్తూ పైరవీలు చేస్తున్నారు.

## హైకమాండ్ నిర్ణయం కోసం వెయిటింగ్



### తెలంగాణ బీజేపీ సారథి ఎవరు

- ఈటలకే పదవి దక్కుతుందా?
- ఈ రోజే తేలునుంది
- అమిత్‌షాతో భేటీ అనంతర ప్రకటన
- అయినా ఆగని పైరవీలు
- అధిష్టానం చుట్టూ ఆశావహులు

### ఈటలకే అధిష్టానం మొగ్గు

బీజేపీ రథ సారథి మల్కాజిగిరి ఎంపీ ఈటలరాజేందర్‌కు ఇవ్వడానికి అధిష్టానం మొగ్గు చూపు తున్నట్లు ఆ పార్టీలో చర్చ జుగుతుంది.ఇవాళ ఢిల్లీలో కేంద్ర మంత్రి అమిత్ షాతో ఆయన సమావేశం కానున్నారు. ఆ తర్వాత భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటలను నియమిస్తూ అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు తెలిసింది. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఈటలకి ఉన్న విస్తృత పరిచయాలు, మంత్రిగా పనిచేసిన అనుభవం, సమర్ధవంతమైన నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. ఈ ఇమేజ్ దృష్టిలో పెట్టుకొని అధిష్టానం పరిశీలనకు తీసుకు న్నట్లు తెలిసింది.

### స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో...

తెలంగాణ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో పార్టీ పుంజుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ మరింత బలోపేతం కావడానికి స్థానిక సంస్థల ఎన్నికలు వేదికగా తీసుకోవాలి. ఇదే సమయంలో పార్టీ సారథిగా సమర్థవంత నాయకుడు అవసరమని బీజేపీ అధిష్టానం గుర్తించింది. పార్టీ పదవి కోసం ఆశిస్తున్న వారిలో ఉద్యమ చరిత్ర గల ఉన్న నేతల్లో ఈటెల రాజేందర్ కు మంచి గుర్తింపు ఉంది. కనుక ఆయన వైపు అధిష్టనం మొగ్గు చూపుతున్నట్లు ఉంది.

## విద్యుద్ఘాతంతో అన్నదమ్ముల మృతి

### ఇద్దరూ మైనర్లే.. ముండ్లపాడులో విషాదం

ప్రకాశం జిల్లా గిద్దలూరులో విషాదం చోటుచేసుకుంది. టాటా ఏస్ వాహనానికి విద్యుత్ వైర్లు తగిలి అన్నదమ్ములు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. గిద్దలూరు సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం ఉదయం ఈ దుర్ఘటన జరిగింది. గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన లోకి(17), సాయి(14)లుగా గుర్తించారు. ఓ శుభకార్యానికి ఆటోలో షామియానా సామాన్లు తీసుకువచ్చి తిరిగి వెళ్తుండగా నీటి బోరువిద్యుత్తు వైర్ ఆటోను తాకింది. విద్యుత్తు ఆటోకు విద్యుత్తు ప్రవహించటంతో ఆటోలోని అన్నదమ్ములు అక్కడికక్కడే మృతి చెందారు. అన్నదమ్ములను కాపాడుకునేందుకు కుటుంబసభ్యులుస్థానికఓప్రైవేటువైద్యశాలకుతరలించారు. కానీఅప్పటికేఇద్దరుమృతిచెందినట్లుగావైద్యులునిర్ధారించారు. ఒకేకుటుంబంలోఇద్దరు మృతిచెందడంతోముండ్లపాడు గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

